క్లుప్తంగా

కాకినాడ రోడ్డులో ట్రాఫిక్ మళ్లింపు

సామర్లకోట: స్థానిక కాకినాడ **రోడ్డులో** సోమవారం నుంచి ట్రాఫిక్‌ను **మళ్లించారు.** వీకే రాయపురం నుంచి మాధవపట్నం శివారు వరకు ఉన్న గోతులను పూడ్చే కార్యక్రమంలో భాగంగా ఆర్ అండ్ బీ అధికారులు సామర్లకోట-కాకినాడ రోడ్డులో వాహనాలు రాకుండా చూడాలని సూచించడంతో ట్రాఫిక్ ఎస్సై అడపా గరగారావు ఆధ్వర్యంలో సామర్లకోట నుంచి కాకినాడ వెళ్లే వాహనాలను అచ్చంపేట ఏడీబీ రోడ్డు మీదుగా మళ్లించారు. అలాగే కాకినాడ నుంచి వచ్చే వాహనాలను సర్పవరం నుంచి పనసపాడు, అచ్చంపేట ఏడీబీ రోడ్డు మీదుగా వాహనాలు సామర్లకోటకు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. చిన్న వాహనాలను మాత్రం కాకినాడ నుంచి కాకినాడ రోడ్డులో సామర్లకోట చేరుకోవడానికి అనుమతి ఇచ్చారు. కొన్ని రోజులుగా రైల్వే గూడ్స్ యార్డులో ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం లోడ్ వస్తుండడంతో వాటిని తరలించే సమయంలో ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని రైల్వే గూడ్స్ యార్డు వద్ద కానిస్టేబుల్‌ను నియమించాలని స్థానికులు కొరుతున్నారు.

పింఛన్లు ప్రాధాన్యక్రమంలో మంజూరు చేయాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్ హరిబాబు

సామర్లకోట: వితంతు పింఛన్లను ప్రాధాన్యక్రమంలో మంజూరు చేయాలని కౌన్సిలర్ నేతల హరిబాబు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్యకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆరు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నవారికి కాకుండా ఇటీవల దరఖాస్తు చేసుకున్నవారికి పెన్షన్లు మంజూరు చేశారని, ఇది సరైన విధానం కాదని పేర్కొన్నారు. ప్రాధాన్య క్రమంలో పింఛన్లు మంజూరు చేయవలసి ఉండగా ప్రభుత్వ నిర్ణయం అంటూ పింఛన్లు మంజూరు చేయడంతో దరఖాస్తుదారులు కౌన్సిలర్లను నిలదీస్తున్నారన్నారు. వితంతు పింఛన్ల సమస్యపై జిల్లా కలెక్టర్ ద్వారా సమస్యను ప్రభుత్వానికి నివేదించాలని ఆయన కొరారు.

ఘనంగా మరిడమ్మ గరగ ఉత్సవం



అమ్మవారి గరగ ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న ఈఓ విజయలక్ష్మి

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు మరిడమ్మ అమ్మవారి గరగ ఉత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా అమ్మవారిని సాంప్రదాయబద్ధంగా పుట్టింటికి వెళ్లి వచ్చేందుకు ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో గరగలను తీశారు. ఆలయం వద్ద గరగల నాట్యం అనంతరం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో గరగ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'అనిశెట్టి'కి జ్యోతిష రత్న అవార్డు



జ్యోతిషరత్న అవార్డు అందుకుంటున్న అనిశెట్టి

కొత్తపల్లి: గొల్లప్రోలు పట్టణానికి చెందిన అనిశెట్టి రవీంద్ర సత్యప్రసాద్‌ను జ్యోతిష్య రత్న అవార్డు వరించింది. విశాఖపట్నంలో విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైదిక సమ్మేళనంలో ఆయన ఈ అవార్డు అందుకున్నారు. కాగా రవీంద్ర సత్యప్రసాద్ కాకినాడ, తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాల్లో ఉచితంగా వాస్తు, జ్యోతిష సేవలను అందిస్తున్నారు. అవార్డు పొందిన రవీంద్ర సత్యప్రసాద్‌ను పలువురు అభినందించారు.

సబ్సిడీ నిల్.. కష్టాలు ఫుల్

- రాయితీపై పశువుల దాణా సరఫరాను నిలిపివేసిన ప్రభుత్వం
- భారంగా మారిన పశువుల పెంపకం
- ఆందోళన చెందుతున్న పాడిరైతులు
- ప్రోత్సాహకాలు కొనసాగించాలని డిమాండ్



వాకతిప్పలో పాడి రైతులకు రాయితీపై దాణా సరఫరా చేస్తున్న అధికారులు (ఫైల్)

కొత్తపల్లి: గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాడి రైతులను పోత్సహించింది. పాల ధరలను పెంచడంతో పాటు వారికి పలు పోత్సాహకాలను అందించింది. కాగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రోత్సాహకాలు, సబ్సిడీలను నిలిపివేస్తూ పాడి పరిశ్రమను నిర్వీర్యం చేస్తోంది. పాడి రైతులకు రాయితీపై అందించే పశువుల దాణా(సమీకృత దాణా) పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో పశువులను మేపడం భారంగా మారుతుందని పాడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో సుమారు 42 వేల ఆవులు, గేదెలు ఉండగా కొత్తపల్లి మండలం 1830 ఆవులు, 10205 పాడి గేదెలు ఉన్నట్లు కొత్తపల్లి పశువైద్యాధికారి శ్రీమన్నారాయణ తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో ప్రోత్సాహకాలు

గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాడి రైతులకు అండగా నిలిచింది. పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు పశువులకు పోషకాహారం అందించేందుకు సమీకృత దాణాను ప్రభుత్వం రాయితీపై పాడి రైతులకు సరఫరా చేసేది. 200 కిలోల సమికృత దాణా-టోటల్ మిక్స్‌డ్ రేషన్ (టీఎంఆర్) బస్తా ధర మార్కెట్‌లో రూ.3160 ఉండగా సుమారు 58 శాతం రాయితీ రూ.1860 పోగా రూ.1300కే రైతులకు అందించారు. అలాగే రైతులకు గడ్డి కోత యంత్రాలను రాయితీపై సరఫరా చేశారు. గడ్డి కోత మెషీన్ ధర రూ.33970 ఉండగా 40 శాతం రాయితీ రూ.13588 మినహా రూ.20382కే రైతులకు అందజేశారు. గడ్డి విత్తనాలను 75 శాతం రాయితీపై సరఫరా చేశారు. **కాగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం గడ్డి విత్తనాలు పథకాన్ని మాత్రమే కొనసాగిస్తోంది. పశువుల దాణా పథకాన్ని గత ఆరు నెలలుగా నిలిపివేసింది. ప్రభుత్వం సబ్సిడీ దాణా పథకాన్ని** నిలిపివేయడంతో గ్రామాల్లో పాడి రైతులు పశువులను పెంచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పాడి రైతులకు అందించే ప్రోత్సాహకాలను కొనసాగించాలని కోరుతున్నారు.

ఎండు గడ్డి ధరలకు రెక్కలు

గతంలో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వరి పంటను సంప్రదాయ పద్ధతిలో కూలీలతో కోత కోయించి పనలపై వారం రోజులు ఆరిన తర్వాత ట్రాక్టర్లతో నూర్పిడి చేసేవారు. ఈ విధానంతో రైతులకు కావలిసినంత ఎండు గడ్డి లభించేది. ప్రస్తుతం వరి కోత యంత్రాల రాకతో ఎండు గడ్డికి గిరాకీ పెరిగింది. మెషన్‌తో కోత కోసిన గడ్డి పశుగ్రాసానికి పనికి రాదు. దీంతో ట్రాక్టర్ ఎండుగడ్డి ధర రూ.13 వేల నుంచి రూ.15 వేల వరకూ పలుకుతోంది.

సమీకృత దాణా కోసం వినతులు



సమీకృత దాణా కోసం పాడి రైతుల నుంచి వినతులు వస్తున్నాయి. వచ్చిన దరఖాస్తులను ఉన్నతాధికారులకు పంపించాం. ప్రభుత్వం పథకంపై ఎటువంటి మార్గదర్శకాలు ఇవ్వలేదు. పథకాన్ని అమలు చేస్తే సమీకృత దాణాను రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

– శ్రీమన్నారాయణ, పశువైద్యాధికారి, కొత్తపల్లి

గతంలో రాయితీపై దాణా ఇచ్చారు



మాది నాగులపల్లి. గతంలో మాకు 5 పశువులు ఉండేవి. దాణా రాయితీపై తీసుకుని పశువులకు పెట్టేవాళ్లం. కొద్ది నెలలుగా ప్రభుత్వం పశువుల దాణాను సరఫరా చేయడం లేదు. పశువుల పెంపకంగా భారంగా మారుతుంది. ప్రభుత్వం రాయితీపై సమీకృత దాణాను అందిస్తే పాడిరైతులకు భారం తగ్గుతుంది.

– యరకం ప్రసాద్‌రెడ్డి పాడిరైతు, నాగులపల్లి

పంచారామ క్షేత్రంలో భక్తుల కిటకిట



సామర్లకోట పంచారామ క్షేత్రంలోని స్వామి వారు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలా త్రిపుర సుందరి సమేత కుమారా రామ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు కిటకిటలాడారు. స్వామి వారికి ప్రీతికరమైన సోమవారం కావడంతో ఆలయంలో తెల్లవారు జాము నుంచి భక్తులు స్వామి వారిని దర్శనానికి బారులు తీరారు. ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో స్వామి వారికి పిఠాపురం మహారాజా గోత్రనామాలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే లక్షపత్రి పూజలు జరిగాయి. ఆలయానికి వచ్చిన భక్తులు ధ్వజస్తంభం వద్ద ఉన్న శివలింగానికి పాలు, ఆలయ పుష్కరిణి నుంచి తీసుకువచ్చిన నీళ్లతో స్వయంగా అభిషేకాలు చేసుకున్నారు. ఆలయంలోని పెద్ద నంది, మూల విరాట్ ఉప ఆలయాలు, స్వామి వారిని అమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఉదయం ప్రసాదం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. ఆలయ పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, అల్లకి రాజగోపాల్‌శర్మ, సన్నిధిరాజు వెంకటరమణ, చెరుకూరి సుందరరామయ్య, శ్రీకాకుళపు సత్యనారాయణమూర్తి, వినయ్ పూజలు చేశారు. సాయంత్రం స్వామి వారిని అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేశారు.

రీ సర్వే సక్రమంగా నిర్వహించాలి



అసిస్టెంట్ కలెక్టర్ భావనకు వినతి పత్రం అందజేసిన ఎంపీపీ సత్తిబాబు

సామర్లకోట: రాష్ట్ర వ్యాప్తంగా రైతుల భూముల రీ సర్వేను సక్రమంగా పూర్తి చేయాలని తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విధులపై అవగాహన పొందేందుకు అసిస్టెంట్ కలెక్టర్ భావన నెలరోజుల పాటు శిక్షణ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమె శనివారం మండల పరిధి సర్వేయర్లు, వీఆర్వోలతో తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో వేట్లపాలెం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని, దీనిని దృష్టిలో పెట్టుకుని సర్వే సమయంలో రైతులకు చెందిన దస్తావేజులు, పాస్ పుస్తకాల జెరాక్సు తీసుకొని వారి వారి భూములను రీ సర్వే చేసి అనంతరం సర్వే రిపోర్టును వారికి అందజేయాలన్నారు. వారి నుంచి అభ్యంతరాలు ఎదురైతే పరిష్కరించాలని, లేకుంటే ఆన్‌లైన్ చేయాలని సూచించారు. రీ సర్వేలో వీఆర్వోలు అందుబాటులో ఉండాలని సూచించారు.

బాధితులను ఆదుకోవాలి

మండల పరిధిలోని వేట్లపాలెం గ్రామంలో గత నెల 15వ తేదీన జరిగిన దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని అసిస్టెంట్ కలెక్టరు భావనకు ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన దాడి ఘటనను వివరించి కాల్దరి ప్రకాశరావు, కాల్దరి చంద్రరావు, కాల్దరి ఏసుబాబు కుటుంబాల వారు జీవనోపాధి లేక ఇబ్బంది పడుతున్నారని, వారికి న్యాయం చేయాలని సత్తిబాబు విజ్ఞప్తి చేశారు. గత నెల 21న జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేశామని ఎంపీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.చంద్రశేఖరరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ పద్మజారెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వై.శ్రీనివాసు, మండల సర్వేయర్ పి.సీతారామాచార్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



నిర్మాణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలిస్తున్న జేసీ రాహుల్ మీనా

కొత్తపల్లి: గొల్లప్రోలు పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పరిశీలించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పర్యటన ఉన్న నేపథ్యంలో అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. మొగలి సూర్యుడు మంచినీటి చెరువు గట్టు చుట్టూ చేపట్టిన వాకింగ్ ట్రాక్, అర్బన్ హెల్త్ భవనం నిర్మాణం, రక్షిత మంచినీటి పథకం పంపు హౌస్, తహసీల్దార్ కార్యాలయం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అయన వెంట తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కర్రి స్వప్న, నగర పంచాయతీ కమిషనర్ కనకరావు, డీఈ గంగరాజు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్



అర్జీ స్వీకరిస్తున్న ఆర్డీఓ శ్రీరమణి

పెద్దాపురం: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్టు ఆర్డీఓ కె.శ్రీరమణి అన్నారు. డివిజన్‌లో ఆయా మండలాల నుంచి ఆరు అర్జీలు అందినట్లు ఆర్డీఓ తెలిపారు. అనంతరం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో వచ్చే ప్రతి అర్జీని ఆయా శాఖలకు బదిలీ చేసి సమస్యను పరిష్కంచరిందేకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. పీజీఆర్‌ఎస్‌లో వచ్చే ప్రతి అర్జీ సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్న ఉద్దేశంతో డివిజన్ స్థాయిలో అన్ని శాఖల అధికారులు స్పందనకు హాజరయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. పీజీఆర్‌జీఎస్‌లో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాల్సిన బాధ్యత సంబంధిత శాఖాధికారిపై ఉంటుందన్నారు. ఈ వారం నిర్వహించిన స్పందనకు ఆరు ఫిర్యాదులు అందాయన్నారు. ఆయా అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు ఆదేశించినట్టు ఆర్డీఓ శ్రీరమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, డీటీ భానుకుమార్, గృహ నిర్మాణ శాఖ ఏఈ రవిశంకర్, డీవైఈఓ శర్మ, చప్పిడి రాజు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం సాయం అందజేత

సామర్లకోట: మండల పరిధిలోని పనసపాడు గ్రామానికి చెందిన బత్తుల లోహితేశ్వరికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,80,199 చెక్కును అందజేసినట్లు ఆ గ్రామ సర్పంచ్ చీకట్ల వెంకటేష్ తెలిపారు. ఈ చెక్కును అచ్చంపేటలోని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప స్వగృహంలో అందజేసినట్టు తెలిపారు.

అర్జీదారులలో నమ్మకం పెంచాలి

ఎంపీడీఓ హిమ మహేశ్వరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ హిమమహేశ్వరి

సామర్లకోట: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో అర్జీదారులు ఇచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించి వారిలో నమ్మకం పెంచాలని ఎంపీడీఓ కె. హిమామహేశ్వరి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ గ్రీవెన్స్‌ను పురస్కరించుకుని అధికారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అర్జీలు ఇస్తే పరిష్కారం కావనే అపోహతో అనేక మంది కాకినాడ కలెక్టరేట్‌లో అర్జీలు ఇస్తున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని అర్జీదారుల నుంచి వచ్చిన సమస్యలను బట్టి వాటిని పరిష్కరించాలని, పరిష్కారానికి అవకాశం లేక పోతే అందుకు కారణాలు చెప్తూ అర్జీదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓ పీఆర్డీ భైరవమూర్తి, వ్యవసాయశాఖ అధికారి ఐ.సత్య, మండల ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుభాషిణి, ఉపాధి హామీ ఏపీఓ ప్రభాకరరావు, ఇందిర క్రాంతి పథం ఏపీఎం జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జూదాలు వద్దు సంప్రదాయ క్రీడలే ముద్దు



విజేతలకు బహుమతులు అందిస్తున్న సీఐ శ్రీనివాస్

కొత్తపల్లి: జూదాలు వద్దు సంప్రదాయ క్రీడలే ముద్దు అని పిఠాపురం సీఐ శ్రీనివాస్ అన్నారు. గొల్లప్రోలు మండలం చెందుర్తిలో సోమవారం వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సంక్రాంతిని పురస్కరించుకుని గ్రామాల్లో జూదాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ప్రతిఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో ఎవరైనా కోడి పందేలు, గుండాట, పేకాట, క్రికెట్ బెట్టింగ్ ఆడితే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థుల ప్రతిభ



హసన్‌బాదలో గెలుచుకున్న సర్టిఫికెట్లను హెచ్‌ఎంతో కలసి చూపుతున్న విద్యార్థులు

కరప: స్థానిక నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుడో మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. కాజులూరు మండలం హసన్‌బాద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన కుడో మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో కరప విద్యార్థులు పాల్గొని విజయం సాధించారన్నారు. ఈ కుడో పోటీలలో ప్రతిభ చూపిన పి.వీరప్రవీణకుమార్, డి.ఈశ్వర్ దుర్గాప్రసాద్, జి.దుర్గా దిలీప్, పి.రవికిరణ్, ఎ.రోహిన్, ఎస్.యశ్వంత్ కృష్ణచైతన్య, టి.దుర్గా ప్రసాద్, డి.డేవిడ్, వి.అభిరామ్ రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ దేవు దుర్గారావు, పీడీ కె.శ్రీనివాసరావు, స్టాఫ్ సెక్రటరీ ఎం.రమేష్, టి.శ్రీనివాస్ తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



కుతుకుడుమిల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ వెంకటలక్ష్మి

కొత్తపల్లి: గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి ఆదేశించారు. మండలంలోని కుతుకుడుమిల్లి జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆమె పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఆమె వెంట పలు శాఖల అధికారులు ఉన్నారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకుళం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55